



# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 11-01-2024 సంపుటి : 06 సంచిక : 122 పేజీలు : 8 వెల : రూ 3-00

# తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్

## గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో మోడీ

గాంధీనగర్,జనవరి10 : భవిష్యత్తులో ప్రపంచంలోనే తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ ఏజెన్సీల అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన 'గుజరాత్ అంతర్జాతీయ సదస్సు 2024'లో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయీద్ అల్ నహ్యాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాక భారత్–యూఏఈ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో స్థిరత్వానికి మూల స్తంభంగా, విశ్వమిత్రగా, సమస్యలకు పరిష్కారాలు కనుగొనగలిగే సాంకేతిక కేంద్రంగా, ప్రతిభావంతులైన యువత కలిగిన శక్తివంతమైన కేంద్రంగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోంది. ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించగలమనే భావనను ప్రపంచ దేశాలకు భారత్ కలిగించిందని అన్నారు. ఇటీవలే భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను చేసుకుంది. రాబోయే 25 ఏళ్లు భారత్‌కు అమృత కాలం. ఈ 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచంలో భారత్ మూడో



ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనేందుకు నాది భరోసా అని ప్రధాని మోదీ తెలిపారు. భారత చరిత్రలో నరేంద్ర మోదీ అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ అన్నారు. గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. 'భారతీయులు ఎక్కువగా 'మోదీ హైతో ముమ్‌కిన్ హై'అని ఎందుకు అంటున్నారని విదేశాల్లోని మిత్రులు నన్ను అడుగుతారు. దానికి నేను చెప్పే సమాధానం.. భారత ప్రధాని తన సంకల్పంతో సవాళ్లను అధిగమించి అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేశారు. అందుకే భారతీయులు మోదీ హైతో ముమ్‌కిన్ హై అంటారని చెప్పానని తెలిపారు.

# వైసిపిలో సీట్ల మార్పిడి కలకలం

## పలుచోట్ల అభ్యర్థుల మార్పు
## గెలుపే లక్ష్యంగా జగన్ కఠిన నిర్ణయం




అమరావతి,జనవరి10( :ఏపీ రాజకీయాల్లో సంచలనం రేపుతున్న అధికారపార్టీ మార్పులు చేర్పుల అంశం తుది అంకానికి చేరుకుంది. సిట్టింగ్‌లకు దాదాపు పలుచోట్ల టిక్కెట్ నిరాకరణ జరుగుతోంది. నిర్మొహమాటంగా టిక్కెట్ లేదని చెప్పేస్తున్నారు. పలువురు ఎంపిలకు, ఎమ్మెల్యేలకు టిక్కెట్లు లేవని చెప్పడంతో పాటు పలువురి స్థానాలను మార్చేస్తున్నారు. ఈలోపు ఎమ్మెల్యేలు, మంత్రులు, మాజీ మంత్రులు.. సీఎం ఆఫీసుకు క్యూ కడుతున్నారు. ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మార్పులు చేర్పుల విషయంలో వైసీపీ మరింత దూకుడుగా ముందుకెళ్తోంది . ఇప్పటికే రెండు విడతల్లో 40 మంది దాకా ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చిన అధికార పార్టీ.. 29మందితో మరో జాబితాను విడుదల చేయనుంది. దీనిపై పలువురు నేతలతో చర్చించిన సీఎం జగన్.. భారీ కసరత్తే చేసినట్టు తెలుస్తోంది. క్యాంప్ ఆఫీసుకు నేతలు క్యూ కట్టారు. ఈ లిస్టులో మంత్రులు బొత్స, బుగ్గన, జయరాం.. ఎంపీలు సత్యవతి, గోరంట్ల మాధవ్ ఉన్నారు. తోట త్రిమూర్తులు, ద్వారంపూడి, అయోధ్యరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, తెల్లం బాలరాజు కూడా ముఖ్యమంత్రిని కలిశారు. అధిష్ఠానం నిర్ణయంపై కొందరు విధేయత ప్రకటిస్తుంటే.. మరికొందరు తమదారి తాము చూసుకుంటు న్నారు. ఇటీవల వైసీపీ అధిష్ఠానంపై ధిక్కార స్వరం వినిపించిన కాపు రామచంద్రారెడ్డి.. మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత రఘువీరారెడ్డిని కలిశారు. ఈసారి ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. ఇక, నిన్నటికి నిన్న సంచలన వ్యాఖ్యలతో దుమారం రేపిన శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.. సడెన్‌గా స్వరం మార్చారు. తాను జగన్‌ను ఒక్క మాటా అనలేదనీ.. కేవలం అధికారుల తీరుపైనే తాను మాట్లాడానని చెప్పుకొచ్చారు. అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని ఎంపీలు గోరంట్ల మాధవ్, నందిగం సురేష్ అంటున్నారు. అటు రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపైనా వైసీపీ కసరత్తు పూర్తయినట్టు తెలుస్తోంది. ముగ్గురు సభ్యులను దాదాపు ఖరారు చేసిన వైసీపీ.. ఓసీ వర్గానికి చెందిన వైవీ సుబ్బారెడ్డి, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన గొల్ల బాబురావు, బలిజ వర్గానికి చెందిన జంగాలపల్లి శ్రీనివాస్‌ని ఎంపిక చేసింది. అయితే రాబోయే జాబితాలో ఎవరి పేర్లు ఉంటాయి? ఎవరి పేర్లు పోతాయన్నది ఉత్కంఠ కొనసాగుతోంది.

# సంక్రాంతి వేడుకల సందర్భంగా ఆప్కో లో 30శాతం రాయితీతో వస్త్ర విక్రయాలు

## చేనేత జౌళి శాఖ కమీషనర్, ఆప్కో వైస్ ఛైర్మన్, ఎండి ఎంఎం నాయక్

విజయవాడ జనవరి 10 రాష్ట్రంలోని అన్ని ఆప్కో విక్రయశాలల్లో సంక్రాతి పండుగ సందర్బంగా సరికొత్త వస్త్రశ్రేణిపై 30శాతం ప్రత్యేక రాయితీ అమలు చేస్తున్నట్లు చేనేత జౌళిశాఖ కమీషనర్ ఆప్కో వైస్ ఛైర్మన్ ఎండి ఎంఎం నాయక్ తెలిపారు. ఎంపిక చేయబడిన వస్త్రశ్రేణిపై 50 వరకు ప్రత్యేక రాయితీని ఇస్తున్నామన్నారు. ఈ అవకాశం ఈనెల 21 అదివారం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థగా చేనేత కళాకారుల ఉన్నతికి పాటు పడుతున్న ఆప్కో రాష్ట్రం లోని చేనేత వస్త్రాభిమానుల కొరకు తగ్గింపు ధరలలో ఆధునిక వెరైటీలను సిద్ధం చేసిందన్నారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత కళాకారులు చేనేత మగ్గాలపై నేసిన, నాణ్యమైన, పేరెన్నికగల వెంకటగిరి మంగళగిరి మాధవరం చీరాల ఉప్పాడ పట్టు కాటన్ చీరలు మదనపల్లి ధర్మవరం పట్టు చీరలు పోలవరం అంగర బందరు, రాజమండ్రి మోరి కాటన్ ఫాన్సీ చీరలు తువాళ్ళు ధోవతులు లుంగీలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళలు పురుషులు, పిల్లలకు అవసరమైన రెడీమేడ్ గార్మెంట్స్, లాల్చీ పైజమా, మోడీ జాకెట్స్, డ్రెస్ మెటీరియల్స్ కూడా సంక్రాంతి రాయితీ లభిస్తుందని చేనేత



వస్త్రాభిమాను సమీప ఆప్కో విక్రయశాలలను దర్శించి ఈ సంక్రాతి పండుగను ఆప్కో వస్త్రాలతో జరుపుకొని నేత కార్మికులకు చేయూత నివ్వాలని నాయక్ తెలిపారు.ఆప్కో చేనేత వస్త్రాలు ఆన్లైన్ లో కూడా అందు బాటులో ఉన్నాయనిహ్ట్‌జూ:// ఝఝఝజూఎశోటఝఎతీఉఎం.ఎశీఏ/ వెబ్సై టును సందర్శించటం ద్వారా కోరుకున్న వస్త్రాలను నేరుగా ఇంటికేఅర్డర్‌చేయగలిగే అవకా శం ఉందని వివరించారు.

# చంద్రబాబు పచ్చి మోసగాడు

## పార్టీ కోసం పనిచేసినా పక్కన పెట్టాడు
## ఆస్తులు అమ్ముకుని అహోరాత్రులు కష్టపడ్డా
## జగన్‌తో కేశినేని భేటీ..వైసిపిలో చేరతానని ప్రకటన

అమరావతి,జనవరి10 :సొంత వ్యాపారాల కంటే టీడీపీ కోసమే ఎక్కువగా పని చేశానని విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. ఎంతో మంది చెప్పినా పట్టించుకోకుండా, తెలుగుదేశం పార్టీలోనే కొనసాగానని కేశినేని నాని తెలిపారు. ఇన్ని రోజులు టీడీపీ కోసం, ప్రజల కోసం ఎంతో చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2 వేల కోట్ల ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చిందని.. టీడీపీ అధినేత చంద్రబాబు పచ్చి మోసగాడు అని కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. పంచాయితీ, జెడ్పీటీసీ, ఎంపిటీసీ, కార్పోరేషన్, జనరల్ ఎలక్షన్ ల ఖర్చులు తానే భరించినా, అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయని చెప్పారు. తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో కేశినేని నాని బుధవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. కేశినేని నాని వెంట ఆయన కుమార్తె శ్వేత కూడా ఉన్నారు. సీఎం జగన్ తో భేటీ ముగి సన అనంతరం ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడారు. టీడీపీకి తన రాజీనామా పొందిన తరువాత వైసీపీలో చేరతానని స్పష్టం చేశారు. టీడీపీలో ఇంక అవమానాలు భరించలేకనే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. సొంత పార్టీ నేతల నుంచి ఎన్ని అవమనాలు ఎదురైనా తట్టుకుని నిలబడ్డానని, చంద్రబాబు పచ్చి మోసగాడు అని ప్రపంచానికి తెలుసు, కానీ ఈ స్థాయిలో మోసం చేస్తాడని





ఊహించలేదన్నారు. రాబిన్ శర్మ టీమ్ మన పార్టీకి ఎన్నికల్లో 5 కంటే ఎక్కువ సీట్లు రావని చెప్పారని.. కానీ ఆ రిపోర్ట్ బయటకు రావొద్దని తనకు సూచించినట్లు కేశినేని నాని వెల్లడించారు. ఓ వ్యక్తితో ప్రెస్ మీట్ పెట్టించి తనను ఉద్దేశపూర్వకంగానే తిట్టించారంటూ మండిపడ్డారు. చెప్పుతో నన్ను కొడతారని ఆ వ్యక్తి తీవ్ర వ్యాఖ్యలు చేస్తే సైతం పార్టీ నుంచి కనీసం స్పందన లేదన్నారు.చంద్రబాబు, లోకేష్ పాదయాత్రతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల భారాన్ని తన భుజాలపై మోశానని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్లలో పార్టీ పట్ల ఏరోజూ వ్యతిరేకంగా పనిచేయలేదని, చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో వారి కుటుంబానికి అండగా ఉండానని గుర్తుచేశారు. విజయవాడ డెవలప్ మెంట్ కోసం తాను ఎలాం టి పనికైనా సిద్ధమన్నారు. 2014 నుంచి 2019 వరకు విజయవాడకు అప్పటి సీఎం చంద్రబాబు వంద కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. గుంటూరు, విజయవాడ అభివృద్ధి చేస్తే కంపెనీలు వస్తాయని చెబితే.. నీకు ఏం తెలియదంటూ తన నిర్ణయాలకు విలువ ఇవ్వలేదని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో 60 శాతం మేర టీడీపీ ఖాళీ అయిపోతు ందన్నారు. త్వరలోనే నేతలు టీడీపీని వీడి వేరే పార్టీలో చేరడం ఖాయమ న్నారు. వైఎస్ జగన్ ని కలిసి కొన్ని విషయాలు చర్చించానని, ఆయనతో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కేశినేని నాని స్పష్టం చేశారు. ఇప్పటివరకూ ఏ ఎన్నికల్లో నెగ్గని నారా లోకేష్ కు సంబంధించిన కార్యక్రమాల్లో, సైతం తనపై వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ కోసం సొంత ఆస్తులు వేల కోట్లు అమ్ముకుని ఖర్చు చేస్తే చివరికి తనకు అవమనాలే మిగిలాయని, వీటిని భరించలేక టీడీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నానని విజయవాడ ఎంపీ కేశినేని నాని స్పష్టం చేశారు.

# చంద్రబాబుకు హైకోర్టులో భారీ ఊరట


## రీజినల్ రింగ్ రోడ్డు, మద్యం, ఉచిత ఇసుక కేసుల్లో
## ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు
## మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ శ్రీనరేష్‌కు బెయిల్



అమరావతి,జనవరి10 తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. బుధవారం నాడు హైకోర్టులో చంద్రబాబుపై ఉన్న మూడు కేసులపై విచారణ జరిగింది. ఈ విచారణలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రీజినల్ రింగ్ రోడ్డు, మద్యం, ఉచిత ఇసుక కేసులల్లో ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనరేష్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్స్ సిద్దార్థ లూథ్ర.. దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఐఆర్ఆర్, మద్యం, ఇసుక కేసుల్లో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపి ఈ మేరకు నిర్ణయం ప్రకటించారు.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసిన తర్వాత.. మరికొన్ని కేసులు తెరపైకి వచ్చాయి.. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, మద్యం కేసు, ఇసుక కేసు.. ఇలా పలు కేసుల్లో సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది.ఈ మూడు కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబుకు ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది. ఇక, ఐఆర్ఆర్, మద్యం కేసు, ఇసుక కేసుల్లో చంద్రబాబుపై సీఐడీ కేసులు నమోదు చేయగా.. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.. ఈ కేసుల్లో విచారణ పూర్తి చేసి తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై గతంలో హైకోర్టు విచారణ జరిపి తిరస్కరించింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని చెప్పింది. దీనిపై సుప్రీంకోర్టులో జరగడం లేదు. కానీ ఆ కేసులో అరెస్టులు చేయవద్దని స్పష్టం చేసింది. సీఐడీ తనపై నమోదు చేసిన కేసులు పూర్తిగా కుట్ర పూరితమని ..ఒక్క సాక్ష్యం లేకండా.. తప్పుడు ఆరోపణతో కేసులు నమోదు చేశారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. తనపై కేసులు నమోదు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాలని తనకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందని.. చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ పర్యటన

## తెలంగాణకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానం
## తొలిసారి అధికారికంగా రేవంత్ పర్యటన



హైదరాబాద్,జనవరి10 : తెలంగాణలో అధికారం చేపట్టాక పాలనలో దూకుడు మొదలు పెట్టిన సిఎం రేవంత్‌రెడ్డిపారిశ్రామిక విధానంలోనూకొత్తఒరవడిని సృష్టిస్తున్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహం ఉంటుందని ప్రకటిం చారు. అలాగే పెట్టుబడులపై దృష్టి సారించారు. రాష్ట్రంలో పెట్టుబడు లను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. పారిశ్రామిక, ఐటీ విధానాలపై కసరత్తు చేస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి... దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరుకా నున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ కూడా సిఎంవో విడుదల చేసింది. ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆయన పర్యటిస్తారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సుకు ఆయన హాజరుకానున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజ నాల గురించి వారికి వివరించ నున్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. దావోస్‌లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీల అధినేతలు, పెట్టుబడి దారులు హాజరవుతుం టారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమార మంగళం బిర్లా, గౌతమ్ అదాని.. వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు. కేంద్రమంత్రు లు, వివిధ రాష్ట్రాల ముఖ్యమ ంత్రులు కూడా ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెళ్లనున్నారు. వాళ్లతోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి వి.శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల వ్యవహారాల విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మీడియా ప్రతినిధి కర్రి శ్రీరామ్, ముఖ్య భద్రతాధికారి తస్వీర్ ఇక్బాల్, ఉదయ సింహా, గుమ్మి చక్రవర్తి వెళ్తున్నారు.

# సంపాదకీయం

గురువారం 11-01-2024

## క్షేత్రస్థాయి అధ్యయనంతోనే భూ సమస్యలకు చెక్ !

రోగం ఏమిటో తెలిస్తే...మందు వేయడం సులభం. అందుకే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం వెల్లగా సమస్యలను గుర్తించి..పరిష్కరించే ప్రయత్నాలను మొదలు పెట్టింది. ధరణిలో భూ సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేసింది. ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా... ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పేరుతో భూముల రిజిస్ట్రేషన్ల లో జరిగిన అవక తవకలను కూడా ప్రభుత్వం వెలికితీయనుంది. అయితే ఇందులో పట్టా బూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములను కూడా గుర్తించాల్సి ఉంది. అలాగే బక్కరైతుల భూములను బలవంతంగా లక్కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను కూడా కమిటీ గుర్తించాలి. ఇందు కోసం కొత్తగా ఏర్పడ్డ కమిటీ గ్రామాల వారీగా వివరాలు నమోదు చేయాలి. అన్యాయం అయిందన్న వారు దరఖాస్తులు చేసుకునే వెసులబాటు ఉండాలి. ధరణిలో ఎక్కినంత మాత్రాన తమకు ధోకా లేదన్న భావన లేకుండా చేయాలి. ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో ముందుగా ధరణిలో సమస్యలను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పేరుకు పోయన భూ సమస్యలకు కారణమైన పోర్టల్‌లో మార్పులు చేర్పులు చేస్తే తప్ప పరిష్కారం సాధ్యంకాదని, రెవెన్యూ అకారులు కూడా ప్రభుత్వానికి ఇప్పటికే సూచించారు. పోర్టల్‌లో సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నాయని నివేదించారు. దీంతో ధరణి పోర్టల్‌లో సమస్యలను తొలగించి సరికొత్తగా రూపొందించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం ఓ మంచి అడుగుగా భావించాలి. చిత్తశుద్ధితో సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలి. ఈ దిశగా ఐదుగురు సభ్యుల కమిటీ పనిచేయగలగాలి. సమాచారం తెప్పించు కుంటే.. అధ్యయనం చేయడం సులువు కాగలదు. కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది కనుక సమగ్ర అధ్యయనంతో ముందుకు సాగాలి. ధరణిపై వేసిన కమిటీలో కన్వీనర్‌తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్... నవీన్ మిత్తల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రైతుల సమస్యలపై పట్టున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా పని చేసిన రేమండ్ పీటర్‌ను ఈ కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించింది. భూ చట్టాల నిపుణుడు, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం అనుబంధ ఆచార్యుడు సునీల్, రెవెన్యూ చట్టాలపై అవగాహన ఉన్న రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్‌ను కూడా ఈ కమిటీలో నియమించారు. ఈ కమిటీ... ధరణి పోర్టల్లోని సమస్యలను గుర్తించి.. వారికి పరిష్కారాలను కనుగొని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంది. వీలైనంత త్వరగా ఈ నివేదిక ఇవ్వాలని.. కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని భూ సమస్యలకు పరిష్కారం చూపేలా ఈ కమిటీ పనిచేయనుందని పేర్కొన్న దరిమిలా సమస్యలపై ఫిర్యాదులను కూడా స్వీకరించాలి. ఏ భూములు ఎలా అక్రమాలకు గురయ్యాయో సమాచారం కూడా తెప్పించుకోవాలి. అలాగే గత బిఆర్ఎస్ పెద్దలు అక్రమంగా ఆక్రమించుకున్న భూములపైనా విచారణ జరగాలి. చెరువుల శిఖాలను ఆక్రమించుకుని బహుళ అంతస్థులు కట్టుకున్న వారి చిట్టాలను కూడా తీయాలి. ప్రధానంగా హైదరాబాద్ లాంటి నగరంలో చెరువులు మాయం అయ్యాయి. చెరువు శిఖాలను మాయం చేశారు. ఇవన్నీ కూడా బయటపడాలి. అప్పుడే ధరణి సంస్కరణలకు అర్థం ఉంటుంది. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు దోచుకుందని కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది. అధికారంలోకి వస్తే... ధరణిని బంగాళాఖాతం వేస్తామని పదేపదే ప్రకటించింది. ధరణి పోర్టల్లో భూముల ఖాతాలు ఉన్న వారికే పట్టా పాసు పుస్తకాల జారీ చేస్తున్నారు. ధరణి వెలుపల 18 లక్షల మంది వరకు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ధరణి పోర్టల్‌తో లక్షల్లో పెండింగ్ సమస్యలు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీటన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేసి పోర్టల్‌ను పునర్నిర్మించే బాధ్యతను కమిటీకి అప్పగించింది. కొత్త సమస్యలు తలెత్తకుండా... ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుకోవడంలో ఈ కమిటీ సమగ్రంగా పనిచేయాలి. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చినా... భూముల సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకే భూమాత పోర్టల్ తీసుకురావడానికి ముందే... ఉన్న సమస్యలకు పరిష్కరించి.. అవి మళ్లీ తలెత్తకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పట్టా భూములతో పాటు అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరించ గలిగేలా చూడాలి. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ జిల్లాల్లో పర్యటించి.. భూ సమస్యలపై అధ్యయనం చేయాలి. కమిటీకి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని ప్రభుత్వం సూచించింది. భూ సమస్యల మూలాలను కనుగొని... వాటి పరిష్కారాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇకపోతే ప్రధానంగా దేవాదాయ, వక్ఫ్ భూములను కాజేశారు. ఇటీవలి భూసమగ్ర సర్వేలా జిల్లాల వారీగా దేవాదాయ భూమల గుర్తింపు స్వాధీనంపై తెలంగాణ దేవాదాయ శాఖ ప్రకటన చేయలేకపోయింది. ఏ గ్రామంలో ఎంత భూమి ఉందో గుర్తించిన దాఖలాలు లేవు. ఆయా గ్రామాల్లో కోట్ల విలువైన భూములు ఉన్నా వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదో చెప్పడం లేదు. అలాగే అర్చక సంఘాలు, బ్రాహ్మణ సంఘాలు కూడా క్షేత్రస్థాయి వివరాలను ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదు.

## మత్స్య సంఘం ఆద్వర్యంలో చెరువులు అభివృద్ధి..

**ఆదోని మత్స్యకార సహాయ పర్యవేక్షకులు నాగరాజు**
**పులికనుమ రిజర్వాయర్ చేపల పునరుత్పత్తి వేలంపాట**



కోసిగి,జనవరి 10 (విభారె న్యూస్) మత్స్యకారుల సంఘం ద్వారా చేరువుల పటిష్టతతో పాటు జీవనభృతి కల్పించడం జరుగుతుందని ఆదోని మత్స్యకార సహాయ పర్యవేక్షకులు నాగరాజు అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీఓ నెంబర్ 99 ప్రకారం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పులికనుమ రిజర్వాయర్ నందు చేపల పెంపకం మరియు పునరుత్పత్తికి 2023-24 సంవత్సరం గాను బుధవారం కోసిగి మండల పరిషత్ కార్యాలయం నందు బహిరంగ వేలం పాటను మత్స్యకార సహాయ సంచాలకులు నాగరాజు ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ,ప్రభుత్వ నిబంధనలకు లోబడే జరుగుతున్న వేలంపాట 2023-24 సంవత్సరం గాను ?68072 రూపాయలతో మొదలు కొని, చివరికి ?80వేల రూపాయలకు పులికనుమ గ్రామానికి చెందిన కె తిక్కయ్య కైవసం చేసుకున్నారని,ఇది ఒక సంవత్సరం కాలవ్యవధి ఉంటుందని,ఈ వేలంపాటలో కోసిగి,పులికనుమ గ్రామ ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వియుఫ్ ఏ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలోని క్యాంపుకార్యాలయంలో తొలి మీటింగ్ లో మంత్రులు పొంగిలేటి తుమ్మల




ఎన్నికల ముందు టిఆర్ఎస్ ఖమ్మం జిల్లాలో ఏ మీటింగ్ పెట్టిన కేసీఆర్ డబ్బు అహంకారం తో ఉన్న వారిని గెలిపించొద్దనే స్లోగన్ ఇచ్చారు..మనం అధికారంలో ఉన్నామా,ముఖ్యమంత్రి గా చేసామా,ప్రజల సొమ్ముదోచుకున్నామాతెర వెనుక వేలాది కోట్లు సంపాదించామా డబ్బువిరజిమ్మడానికిప్రజలు వివేకం తో పది సంవత్సరాలు పాలించి ప్రజల గోడు వట్టని ప్రభుత్వాన్ని దించి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమంత్రులం ప్రజల కష్టాలు తీర్చడానికి ప్రజల సేవకులుగా పనిచేస్తాముగత ప్రభుత్వం 6లక్షల 71 వేల కోట్ల అప్పులు చేసిందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేస్తే అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు ప్రవర్తించిన తీరు మీరు చూసారుఈ ప్రభుత్వం నిబద్ధతతో ఉంది. ప్రజల కష్టాల్లో పాలు పంచుకునే ప్రభుత్వం తప్ప మాయమాటలు చెప్పి ప్రభుత్వం కాదుఇరిగేషన్ ప్రాజెక్టు ల పేరుతో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పామో ఈరోజు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి సమీక్ష చేస్తున్నారుగత ప్రభుత్వం లో చేసిన తప్పులుకనపడతాయాని ఫైళ్లను మాయం చేసే కార్యక్రమం చేపడితే ఆ ఫైళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందిమీరు తప్పు చేయకపోతే ఫైళ్లను మాయం చేయాలని ఎందుకు చూసారుఆనాటి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను వారి తొత్తులకు కట్టబెట్టారుఇప్పటికే ఖమ్మం లో రెండు మూడు అంశాలను కలెక్టర్ బయటకు తీశారుప్రభుత్వ ఆస్తులను ప్రజలకు చెందే విధంగా చేయడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఉందివీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో ఉందికాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ మనోధైర్యం తో గౌరవం గా ఉండి మీ కృషి తో తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో మీరందరూ భాగస్వామ్యులయి అందరం ప్రజల కోసం పని చేయాలి


## ఆధ్యాత్మిక నగరిగా అయోధ్య

**దీపావళి వెలుగుల్లా ప్రతిష్టాపన**
**భారీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టిన పోలీసులు**
**ఏటా ప్రతిష్టాపన చేపడతామన్న సిఎం యోగి**



అయోధ్య,జనవరి 10 అంతారామమయం..ఈ జగమంతా రామమయం అన్నట్లుగా అయోధ్య సర్వాంగ సుందరంగా..ఆధ్యాత్మిక నగరంగా రూపుదిద్దుకుంటోంది. ఎక్కడ చూసినా రామాయణం తాండవిస్తోంది. 22న ఆలయ ప్రతిష్టాపనకు చురుకుగా ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి. అయోధ్యలో అడుగుపెట్టగానే ఆధ్మాత్మిక వాసనలు కనిపిస్తున్నాయి. అయోధ్యలో ఈనెల 22న నూతన రామాలయంలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. ఈ నేపధ్యంలో మున్ముందు అయోధ్యలో అనేక అభివృద్ధి పనులు జరగనున్నాయి. తాజాగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విలేకరుల సమక్షంలో అయోధ్యలో అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అయోధ్యలో సెవెన్ స్టార్ హోటల్ నిర్మిస్తామని, దానిలో శాకాహారం అందిస్తామని యూపీ సీఎం యోగి తెలిపారు. అలాగే ప్రతీయేటా అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ ఉత్సవం నిర్వహిస్తామని అన్నారు. ఎప్పుడో పదేళ్ల క్రితమే జరగాల్సిన ఉత్సవం ఇప్పుడు జరుగుతోందని అన్నారు. ఈ నెల 22న అయోధ్యలో జరిగే ఉత్సవం వెలుగుల పండుగ దీపావళి లా ఉంటుందని అన్నారు. అయోధ్యలో హోటళ్ల ఏర్పాటుకు సంబంధించి 25కు పైగా ప్రతిపాదనలు వచ్చాయన్నారు. వాటిలో ఒకటి కేవలం శాకాహారం అందించే సెవెన్ స్టార్ హోటల్ అని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో చర్చించామని అన్నారు. అయోధ్యకు దేశంలోని నలుమూలల నుంచి రోడ్డు, విమాన, రైలు కనెక్టివిటీ ఏర్పడిందన్నారు. వీధి వ్యాపారుల వ్యాపార నిర్వహణ కు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అయోధ్యలో గ్రీన్ కారిడార్ నిర్మిస్తామని, రామభక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గత రామనవమికి ఐదు లక్షల మంది భక్తులు అయోధ్య కు వస్తారని అంచనా వేయగా, ఆ సంఖ్య 35 లక్షలు దాటిందని ముఖ్యమంత్రి తెలిపారు. అయోధ్యకు వచ్చే రామభక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ క్రమంలో ఈ నెల 22న జరగనున్న అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా.. అయోధ్య విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం భారీగా భద్రత పెంచింది. 150 మందికి పైగా సిబ్బందిని సీఐఎస్ఎఫ్ యాంటీ టెర్రరిస్ట్ కవర్‌ను మంజూరు చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలో 68 వ విమానాశ్రయ టెర్మినల్‌గా మారింది. 2023 డిసెంబర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన అయోధ్య విమానాశ్రయా నికి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) భద్రత అందించనుంది. ప్రయాణికులు రాకపోకలు సాగించే ఎయిర్ గేట్‌వే సదుపాయానికి ముప్పు ఉన్న నేపథ్యంలో ఎయిర్ పోర్టుకు భద్రత కల్పిస్తున్నట్లు సీఐఎస్ఎఫ్ వెల్లడించింది. ప్రారంభోత్సవం సందర్భంగా దేశ విదేశాల నుంచి పలువురు రానున్నందున అయోధ్య లో అవాంఛనీయ ఘటనలు జరగకుం డా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎయిర్ పోర్టు కు సెక్యూరిటీ కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే ఈ సంఖ్యను మరింత పెంచుతామ న్నారు. మొదటి దశలో, విమానాశ్ర యం 65,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. గంటకు రెండు నుంచి మూడు విమా నాలు రాకపోకలు సాగించేలా నిర్మిం చారు. బోయింగ్ 737, ఎయిర్‌బస్ 319, 320 ఈ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యేలా ఏర్పాట్లు చేశారు. రెండో దశలో రన్‌వే పొడవు 2,200 మీటర్ల నుంచి 3,700 మీటర్లకు పెరుగుతుంది

## 11 వ తేదీ అమావాస్య సందర్భంగా దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు..



విభారె న్యూస్ జనవరి 10 కర్నూలు (జిల్లా ప్రతినిధి).శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు గురువారం అమావాస్య సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి సాయం ప్రదోష కాలమునందు(విభూతితో) భస్మార్చన జరుగుతుంది.విభూతితో అర్చన చేసుకోవడం వలన భూత,ప్రేత ,పిశాచాల సమస్యల నుండి, గృహ సంబంధిత నరదృష్టి, శత్రుదృష్టి,అదే విధంగా బాల బాలికల గ్రహ దోషములు ఇతరత్రా అన్ని సమస్యల నివారణకు అమావాస్య ప్రదోషకాలమునందు శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి భస్మార్చన జరుగును.భక్తులు పాల్గొని శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారి సంపూర్ణ అనుగ్రహం పొందగలరు. భస్మార్చన రుసుము: 200/- వంశీ కృష్ణ శర్మ: 9440533770 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## 14 వ తేదీ సూర్య దేవాలయంలో గోదా కళ్యాణం..

విభారె న్యూస్ జనవరి 10 కర్నూలు (జిల్లా ప్రతినిధి).గోదా కళ్యాణం (14-01-2024, ఆదివారము ఉదయం10-30 గం లకు ప్రారంభం.) అత్యంత వైభవోపేతముగా వేద మంత్రోచ్చారణ మధ్య ధనుర్మాసములో భాగంగా భోగి పండుగ నాడు శ్రీ ఛాయా ఉషా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవముగా నిర్వహించడం జరుగుతుంది.ఆలస్య వివాహం వివాహమునందు ఆటంకములు కలుగుతూ ఉన్నప్పుడు ఈ ధనుర్మాసము నందు జరుగు గోదా కళ్యాణమునందు పాల్గొనడం చేత ఆటంకములు తొలగి శీఘ్రముగా వివాహము సిద్ధించును.శ్రీ సూర్యనారాయణ స్వామివారి కళ్యాణ రుసుము ప్రధానముగా - 2,500/-సంకల్పం-116/ -వివరములకు సంప్రదించగలరు..8919495919 8985806794 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777

## సత్యపాల్ సింగ్ బాగ్లే ను కలసిన కోడుమూరు అసెంబ్లీ నాయకులు..



విభారె న్యూస్ జనవరి 10 కోడుమూరు..భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు రూరల్ మండలం గుడిపాడు గ్రామంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యపాల్ సింగ్ బాగ్లే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు జిల్లా అధ్యక్షులు కనిగిరి నీలకంఠ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర భరత్ గుడిపాడు నాయకులు తిరుపాలు మహేష్ తదితరులు పాల్గొన్నారు వేల్పులగోపాల్ మాట్లాడుతూ కోడుమూరు అసెంబ్లీలో ఉన్నటువంటి కోడుమూరు గూడూరు వంటి మేజర్ పట్టణాలకు సంబంధించినటువంటి త్రాగునీటి సమస్యలపై రోడ్ల నిర్మాణం విషయమై అలాగే ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక సదుపాయాలపై పలు అంశాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది అనంతరం గూడూరులో ప్రయాటించారు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని వారికి వినతి పత్రాలు సమర్పించారు అలాగే అంగన్వాడి కార్యకర్తలు వారి యొక్క సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజు కోడుమూరు మండల అధ్యక్షుడు షణ్ముఖ చారి అశోక్ శీను ధనుంజయ గూడూరు పట్టణంలో ఉన్నటువంటి బిజెపి నాయకులు గోరంట్ల శివరాముడు రాజేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజక సమన్వయకర్త మాచాని వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రారంభం..

విభారె న్యూస్ జనవరి 10 ఎమ్మిగనూరు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మాచాని వేంకటేశ్వర్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ/వార్డ్ స్థాయి నుంచి వారిలోని నైపుణ్యాన్ని వెలికితేయడమే ఆడుదాం - ఆంధ్ర ముఖ్య ఉద్దేశమని, జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం - ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాకారులందరూ శ్రద్ధతో పాల్గొని ఫిబ్రవరి 10వ తేదీన విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎమ్మిగనూరు యువతీ యువకులు అత్యధిక స్థాయిలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, నాయకులు, కౌన్సిలర్లు, ఇన్ చార్జు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# వైసీపీ కు రాజ్యసభ గండం

విశాఖపట్టణం, జనవరి 10, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వైసీపీకి ఝలక్ ఇచ్చింది. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించింది. నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించినా.. సంఖ్యా బలం లేకున్నా ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని టిడిపి దక్కించుకుందిఏపీలో వైసీపీకి మరో కొత్త సవాల్. పార్టీ ఎమ్మెల్యేలను నియంత్రించాల్సిన అనివార్య పరిస్థితి. ఎందుకంటే మార్చిలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఏప్రిల్ 2 నాటికి ఏపీ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యులు రిటైర్ అవుతున్నారు. వారి స్థానంలో కొత్త వారి నియామకానికి మార్చిలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ మూడు స్థానాలు వైసీపీకి వస్తాయా? రావా? అన్నది అనుమానమేగత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వైసీపీకి ఝలక్ ఇచ్చింది. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించింది. నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించినా.. సంఖ్యా బలం లేకున్నా ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని టిడిపి దక్కించుకుంది. ఏకంగా వైసీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేల మద్దతును పొందింది. ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల్లో సైతం అదే రిపీట్ అయ్యే అవకాశం ఉంది. రాజ్యసభలో ఏపీకి చెందిన సీఎం రమేష్, కనక మేడల రవీంద్ర కుమార్, వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి రిటైర్ అవుతున్నారు. వీరి స్థానంలో మరో ముగ్గురిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నికలు మార్చిలో జరగనున్నట్లు తెలుస్తోంది.ఏపీ అసెంబ్లీలో 175 ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ ఎమ్మెల్యేలందరినీ మూడుగా విభజిస్తారు. ఒక్కో రాజ్యసభ సీటు గెలవడానికి 59 మంది సభ్యుల మద్దతు తప్పనిసరి. ఈ లెక్కన ఈ మూడు స్థానాలను వైసిపి గెలుచుకోనుంది. కానీ ఇక్కడే టిడిపి మరోసారి గేమ్ ప్లే చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒక్క రాజ్యసభ స్థానానికి టిడిపి పోటీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి అసెంబ్లీలో బలం 23. కానీ అందులో నలుగురు పార్టీ ఫిరాయించారు. అదే సమయంలో వైసీపీ నుంచి నలుగురు టిడిపిలో చేరారు. ప్రస్తుతం టిడిపికి 23 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. రాజ్యసభ సీటు గెలవాలంటే ఆ పార్టీకి మరో 36 మంది అవసరం.వైసిపి పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చుతోంది. దాదాపు ఆ సంఖ్య 80 వరకు ఉంటుందని ఒక అంచనా. ఇప్పటికే రెండు జాబితాలను ప్రకటించారు. మూడో జాబితా వెల్లడి కానుంది. 30 నుంచి 40 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు జగన్ మొండి చేయి చూపనున్నారు. వీరంతా జగన్ కు వ్యతిరేకంగా మారడం ఖాయం. సరిగ్గా ఇదే సమయంలో రాజ్యసభ ఎన్నికలు వస్తే మాత్రం.. బాధిత ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసే అవకాశం ఉంది. అటు చంద్రబాబు సైతం ఆర్థికంగా బలమైన అభ్యర్థిని బరిలో దించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రలోభాలు కూడా తీవ్ర స్థాయిలో ఉండే అవకాశం ఉంది. అటు ఎమ్మెల్యేల పదవీకాలం నెలరోజుల వ్యవధిలో ముగియనుండడంతో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉంది. అందుకే వైసీపీకి ఇది క్లిష్ట సమయం. ఎన్నికల ముంగిట రాజ్యసభ స్థానాన్ని పోగొట్టుకుంటే మాత్రం దాని ప్రభావం సార్వత్రిక ఎన్నికలపై పడుతుంది. మరి జగన్ ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తారో చూడాలి.

# ఎంపీలు.. జంపింగ్ జంపాంగ్ లేనా

విజయవాడ, జనవరి 10, సీపీలో టిక్కెట్ల కేటాయింపు వ్యవహారం రచ్చకు కారణమవుతోంది. నియోజక వర్గాల్లో అభ్యర్థుల మార్పులు చేర్పుల అంశం సిట్టింగ్ అభ్యర్థుల్లో ఆందోళనకు కారణమవుతోంది. ఉన్న స్థానం నుంచి మార్పులు చేయడంపై కొందరు అభ్యర్థుల్లో అసహనం వ్యక్తం అవుతోంది. పార్లమెంటు సభ్యుల్లో పలువురిని అసెంబ్లీకి పోటీ చేయించాలని వైసీపీ భావిస్తోంది. ఈ క్రమంలో గుంటూరు జిల్లాలో మార్పుల వ్యవహారం బెడిసికొట్టగా తాజాగా రాయలసీమలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది.వచ్చే ఎన్నికల్లో టిక్కెట్‌పై గ్యారంటీ లేని వైసీపీ ఎంపీలు పక్క పార్టీల వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ పేరు కూడా తెరపైకి వచ్చింది. సంజీవ్ కుమార్ టీడీపీ వైపు చూస్తున్నారని ప్రచారం జరుగుతోంది. కర్నూలు వైసీపీ ఎంపీని టీడీపీలోకి ఆహ్వానిస్తూ ఆ పార్టీ పొలిటికల్ కన్సల్టెంట్లు చర్చలు జరిపినట్టు తెలుస్తోంది అన్నీ అనుకూలిస్తే త్వరలోనే సంజీవ్ కుమార్ తెలుగుదేశం గూటికి చేరే అవకాశాలున్నాయి.2019 ఎన్నికల్లో తొలిసారి ఎంపీగా గెలిచిన సంజీవ్ కుమార్ పార్టీ అధిష్టానంపై అసంతృప్తిగా ఉన్నారు. టీడీపీ అభ్యర్థిపై 1,48,889ఓట్ల ఆధిక్యంతో గెలిచిన సంజీవ్ కుమార్ పెద్దగా ఎక్కడా కనిపించింది లేదు. పార్టీలో తమకు గుర్తింపు అంతంత మాత్రమేనని అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది.బీసీ సామాజిక వర్గానికి చెందిన సంజీవ్ కుమార్ ఇటీవల టీడీపీ నేతలతో సంప్రదింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటనలో ఆ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కర్నూలు నగరంలో ప్రముఖ డాక్టర్‌గా సంజీవ్ కుమార్ గుర్తింపు పొందారు. ఎంపీగా గెలిచిన తర్వాత పార్టీలో సరైన ప్రాధాన్యత లేకపోవడం, ఢిల్లీలో ఒకరిద్దరు ఎంపీలు మినహా మిగిలిన వారంతా సొంతంగా పనిచేసే అవకాశాలు లేకపోవడంపై ఆయన అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా వైసీపీ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తితో ఉన్నారు. నరసరావుపేట ఎంపీని గుంటూరు నుంచి పోటీ చేయించాలని వైసీపీ అధిష్టానం భావించింది. ఈ మేరకు నిర్ణయాన్ని సిఎం జగన్ చెప్పడంతో లావు దానికి సుముఖత వ్యక్తం చేయలేదు.గుంటూరు పరిధిలో రాజధాని అమరావతి ప్రాంతం ఉండటంతో అక్కడ గెలిచే అవకాశాలు ఉండవని అభ్యంతరం చెప్పినట్టు తెలుస్తోంది. నరసరావుపేట నుంచి మాత్రమే పోటీ చేస్తానని వైసీపీ అధిష్టానంతో తేల్చి చెప్పారు. దీంతో గుంటూరులో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయాలని రాయపాటి కుటుంబానికి ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది.మొదట్లో వైసీపీ నుంచి ఎంపీగా పోటీ చేయడానికి రాయపాటి కుటుంబం ఆసక్తి చూపించినా తాజా రాజకీయ పరిణామాలతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని పక్కకు తప్పుకున్నట్టు చెబుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి పార్టీ నుంచి ఆర్థిక భరోసా ఇవ్వకపోవడం, ఎన్నికల ఖర్చులు సొంతంగా పెట్టుకోవాలనే సూచనలతో చాలామంది నిరాసక్తత చూపుతున్నట్లు వైసీపీలో ప్రచారం జరుగుతోంది.నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సైతం ఈ విషయంల విభేదించినట్టు తెలుస్తోంది. పార్లమెంటు పరిధిలో పోటీ చేసే ఎమ్మెల్యేల ఎన్నికల ఖర్చు భారం తన వల్ల కాదని తేల్చేసినట్టు తెలుస్తోంది.

# కోడి పుంజులకు వయాగ్రా...



ఏలూరు, జనవరి 10,సంక్రాంతి బరిలో కాలు దువ్వేందుకు కోడిపుంజులు రెడీ అవుతున్నాయి. ఇప్పటికే ఏపీలోని పలు జిల్లాల్లో అన్ని హంగులతో జోరుగా బరులు సిద్ధం చేస్తున్నారు నిర్వాహకులు. ఈసారి విదేశీ పుంజులు పందాల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి.జనవరి నెల మొదటి నుంచే సంక్రాంతి కోళ్ల పందాలకు బరులు సిద్ధం చేస్తుంటారు. వందల ఎకరాల్లో బరులు గీస్తూ సకల సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నారు. కోడి పందాల బరి, చుట్టూ వీక్షించేందుకు స్టేజీలు, పార్కింగ్ ఏర్పాట్లు, ఫుడ్ స్టాల్స్, ఇలా సకల హంగులు సిద్ధం చేస్తారు. ఇక బరిలో దిగే కోడి పుంజుల ధరలు ప్రస్తుతం రూ.5 లక్షల వరకూ పలుకుతున్నాయి. పండుగ దగ్గర్లో వీటి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. లక్షలు పెట్టి కోడి పుంజులు కొని కోట్లలో పందాలు వేయడం గోదావరి జిల్లాల్లో చూస్తుంటాం. కోడి పందాలు చూసేందుకు సినీ, రాజకీయ ప్రముఖులు గోదావరి జిల్లాలకు క్యూ కడతారుసంక్రాంతి సీజన్ లో పుంజులకు దెరాణిఖెత్ అనే వైరల్ వ్యాధి సోకి వాటిని బలహీనపరిచింది. దీంతో పెంపకందారుల్లో ఆందోళన చెందుతున్నారు. కోడిపుంజులు బలహీనపడకుండా...తెగుళ్ల నుంచి కోలుకునేందుకు వయాగ్రా, షిలాజిత్, విటమిన్ల కాక్టెయిల్‌తో కూడిన ఆహారం అందిస్తున్నారు. వీటితో కోడిపుంజులు తాత్కాలికంగా బలంగా తయారవుతాయి కానీ భవిష్యత్తులో హాని తప్పదని పశువైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వాటిని మనుషులు తింటే వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పెద్ద పండుగ. ముఖ్యంగా ఏపీలోని గోదావరి జిల్లాలు, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతాయి. కోళ్ల పందాలు, ఎడ్ల పందాలు, రంగుల హరివిల్లులతో గ్రామగ్రామాన సంబరాలు కన్నుల పండుగగా జరుగుతాయి. సంక్రాంతి వేడుకల్లో కోడి పందాలకు ఓ ప్రత్యేకత ఉంది. సంక్రాంతి మూడు రోజులు ఏపీలోని చాలా జిల్లాల్లో భారీగా కోడి పందాలు నిర్వహిస్తారు. ఈ పందాల్లో వందల కోట్లు చేతులు మారతాయి. సంక్రాంతి రోజుల్లో నిర్వహించే పందాలకు ఏడాది ముందు నుంచే కోడి పుంజులను సిద్ధం చేస్తారు. గోదావరి జిల్లాల్లో రకరకాల పేర్లతో పిలిచే కోడిపుంజులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తుంటారు. బరిలో పోటీ పడే కోళ్లకు ప్రత్యేక ఆహారం కూడా పెడతారు. కోడి పందాల నిర్వహణ చట్టరీత్యా నేరమని పోలీసుల ప్రకటన, అనధికార అనుమతులు ఏటా జరిగే తంతులో భాగమే.కత్తి కట్టి బరిలో దించేందుకు కోడి పుంజులను రెడీ చేస్తున్నారు. నెమలి, పర్లా, డేగ, కాకి డేగ, కేతువా రంగును బట్టి వివిధ పేర్లతో కోడిపుంజులను పిలుస్తారు. ఈ పుంజులకు బాదం, పిస్తాతో పాటు మాంసం కూడా ఆహారంగా పెడతారు. ఈ పందాల్లో దేశవాళీ పుంజులకు మంచి గిరాకీ ఉంటుంది. సంక్రాంతి పండుగ సమయాల్లో ఈ కోళ్లు లక్షల ధరకు కొనుగోలు చేసి పందాలు వేస్తుంటారు. అయితే ఈ ఏడాది విదేశీ పుంజులు సైతం బరిలో దిగేందుకు కాలుదువ్వుతున్నాయి. విదేశీ జాతులైన పెరు కోడిపుంజులను బరిలో దించేందుకు పందెంరాయుళ్లు సిద్ధమయ్యారు. పెరు జాతి పుంజులు దేశవాళీ పుంజుల కన్నా తక్కువ ఎత్తులో ఉంటాయి. కానీ వేగంలో పెరు జాతి దూసుకుపోతుంది. ప్రత్యర్థి పుంజు దెబ్బకు దొరక్కుండా పోరాడుతుంది. అందుకు ఈసారి పందెంరాయుళ్లు విదేశీ పుంజుల వైపు మొగ్గుచూపుతున్నారు.

# తెన్నేటి పార్క్ వద్ద ఫ్లోటింగ్ బ్రిడ్జి

విశాఖపట్టణం, జనవరి 10, విశాఖలో ఇటీవలే అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభం అయిన నేపథ్యం లో మరొక స్టన్నింగ్ డెస్టినేషన్ ను ఏర్పాటు చేసేందుకు సిద్దమైంది విశాఖ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ. విదేశీ టూరిస్ట్ లతో పాటు పెద్ద సంఖ్యలో విశాఖకు టూరిస్టులు వచ్చే అవకాశం ఉండడం తో పలు పర్యాటక ప్రాజెక్టులను చేపట్టేందుకు సిద్ధమైన వీ ఎం అర్ డీ ఏ ఫ్లోటింగ్ సీ బ్రిడ్జ్ ను నిర్మించాలని నిర్ణయిం చింది. కేరళలోని త్రిసూర్‌లోని చావక్కడ్ బీచ్‌లోని ఎఫ్ఎస్‌బి తరహాలో రూపొందించబడిన దీని నిర్మాణం ప్రారంభం కానుంది.విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ? ఎఓఖీఆం ఈ ఫ్లోటింగ్ సీ బ్రిడ్జ్ పనిని ప్రారంభించడానికి టెండర్లను పూర్తి చేసి కాంట్రాక్టర్ ను కూడా ఎంపిక చేసింది. ప్రముఖ ప్రైవేట్ కంపెనీ ఓ/రా శ్రీ సాయి మోక్ష షిప్పింగ్ ఉ లాజిస్టిక్స్‌కు ఇప్పటికే అంగీ కార పత్రాన్ని కూడా జారీ చేసేసింది. పనులను పూర్తి చేసి, జనవరి 15న జరుపుకునే సంక్రాంతి నాటికి ఎఫ్ఎస్‌బిని ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వెళ్తోంది.సముద్రంలో తేలియాడుతు న్నట్టు కనిపించే ఈ వంతెనపై ఒకేసారి 100 మంది అడుగు పెట్టే విధంగా దీన్ని రూపొందించారు. అదే సమయం లో సముద్రంలోకి 100 మీటర్లు నడిచే అవకాశం ఉంది. ఆ మేరకు ఏర్పాట్లు దాదాపు పూర్తయింది.జిల్లా కలెక్టర్ కూడా అయిన వీ ఎం అర్ డీ ఏ కమిషనర్ డాక్టర్ ఏ . మల్లికార్జున్ టీవీ9 తో మాట్లాడుతూ సంక్రాంతి నాటికి ఎఫ్ఎస్‌బి పూర్తి చేయాలని మేము డెవెలపర్‌ను కోరామని చెప్పారు. అది సాధ్యం కాకపోతే, జనవరి 20 నాటికి మేము మరో లక్ష్యాన్ని పెట్టుకున్నాము. ఇది ప్రభుత్వం నుండి జీరో-ఇన్వెస్ట్‌మెంట్ ప్రాజెక్ట్, అయితే ఎఓఖీఆంకి ఆపరేటర్ నుంచి ఏటా 15.3 లక్షల ఆదాయం వస్తుంది. అనంతరం మరింత వివరిస్తూ గత సంవత్సరం చవక్కాడ్ బీచ్‌లోని ఎఫ్ఎస్‌బిని పరిశీలించడానికి ఒక అధికార బృందం త్రిస్సూర్‌ని సందర్శించింది. అది పర్యాటకులను బాగా ఆకర్షిస్తున్నట్లు గుర్తించాం. అందువల్ల మేము అదే ప్రాజెక్ట్ ను ఇక్కడ ప్రవేశపె ట్టాలని నిర్ణయించు కున్నామన్నారు.ఈ ఎఫ్ఎస్‌బి మొత్తం 100 మీటర్ల పొడవు వంతెనగా ఉంటుంది. సముద్రం లో 15 మీటర్ల వంతెన బీచ్‌లో, మిగిలిన 85 మీటర్ల పొడవైన వంతెన సముద్రపు నీటిపై తేలుతుంది. వ్యూ పాయింట్ వంతెన చివరిలో ఉంటుంది. వంతెన వెడల్పు సుమారు మూడు మీటర్లు. దీనిని ఊఆఖఇ మాడ్యులర్ ఫ్లోటింగ్ ఇటుకలతో నిర్మించనున్నారు. 1 కోటి వరకు నిర్మాణ వ్యయం అవుతుందని అంచనా వేశారు.వీ ఎం అర్ డీ ఏ అధికారి మాట్లాడుతూ "ఎఫ్ఎస్‌బికి వచ్చే సందర్శకుల సౌకర్యార్థం పర్యాటక సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి 100 చదరపు గజాల బీచ్‌ఫ్రంట్ ల్యాండ్‌ను కేటాయించామన్నారు. ఆంధ్రా యూనివర్శిటీ సెంటర్ ఫర్ స్టడీస్ మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రాజెక్ట్ రూపొందించబడుతుందనీ, ఆర్కే బీచ్, కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియం వంటి ప్రదేశాలను అధ్యయనం చేసిన తర్వాత తెన్నేటి పార్క్ వద్ద ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వివరించారు.

# కాంగ్రెస్ గూటికి కాపు రామచంద్రారెడ్డి



అనంతపురం, జనవరి 10, వైసీపీలో టికెట్ దక్కని వాళ్లకి కాంగ్రెస్ లో తలుపు తెరుచుకుంటున్నాయి. జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ఊపిరి పోసుకొనేలా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక సమీకరణాల నేపథ్యంలో రాష్ట్రంలో చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు లేవని తేల్చేశారు. అందులో అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ముందు వరసలో ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు వైఎస్ఆర్సీపీ ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి వెంట వచ్చిన నేతగా గుర్తింపు ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో కాపు రామచంద్ర రెడ్డి కి టికెట్ ఇవ్వటం కుదరదు అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలపడంతో కాపు రామచంద్ర రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు.తాడేపల్లి సీఎంవో కార్యాలయం నుంచి బయటకు వచ్చి సీఎం క్యాంప్ ఆఫీసుకు సెల్యూట్ చేశారు. జగన్మోహన్ రెడ్డి నమ్మించి గొంతు కోశారని సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అనంతరం వైఎస్ఆర్సీపీకి రాజీనామా చేస్తున్నట్లు కాపు రామచంద్రారెడ్డి వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో కాపు రామచంద్రారెడ్డి, తన భార్య కాపు భారతి రెడ్డి రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పోటీలో ఉంటాం అని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే వారు స్వతంత్రులుగా పోటీ చేస్తారా లేక ఏదైనా వేరే పార్టీ నుంచి పోటీ చేస్తారని రాష్ట్రంలో ఆసక్తి నెలకొంది. దీనికి అనుగుణంగానే వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరటం వైయస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కాపు రామచంద్ర రెడ్డికి కలిసి వచ్చింది. రానున్న ఎన్నికల్లో కాపు రామచంద్రారెడ్డి, భార్య కాపు భారతి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలోకి దిగేందుకు గ్రౌండ్ వర్క్ చేస్తూ వస్తున్నారు. ఈ రోజు కాంగ్రెస్ సీనియర్ నేత సీడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి సొంత ఊరు అయిన నీలకంఠాపురంకు కాపు రామచంద్ర రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. నీలకంఠాపురంలోని నిలకంఠేశ్వర ఆలయంలో కాపు రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీడబ్ల్యూసీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రఘువీరారెడ్డితో రెండు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. జగన్మోహన్ రెడ్డిని నమ్మినందుకు తనకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని రఘువీరారెడ్డితో తన ఆవేదనను వ్యక్తం చేసినట్లు సమాచారం. కాపు రామచంద్రారెడ్డి రఘువీరారెడ్డిని కలవడంతో రానున్న ఎన్నికల్లో కాపు రామచంద్రారెడ్డి దంపతులు షర్మిల నాయకత్వంలో రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గలనుంచి నుంచి పోటీ చేస్తానని గట్టిగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# అంతుచిక్కని అధినేత వ్యూహం


## తలలు పట్టుకుంటున్న వైసీపీ నేతలు

అనంతపురం, జనవరి 10, ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయాలు ఎవరికీ అంతు చిక్కక తలలు పట్టుకుంటున్నారు. తను ఒకటి తలిస్తే.. పార్టీ అధినేత మరొకటి తలిచాడు అన్నట్లుగా ఉంది ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ నేతలు పరిస్థితి. తమ ఊహకు అందని విధంగా పార్టీ అధినేత జగన్ నిర్ణయాలు తీసుకుంటూ వస్తున్నారని జిల్లాలో హాట్ టాపిక్ అయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురం పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. సామాజిక సమీకరణాల కోణంలో ఈసారి పాతవారికి కాకుండా కొత్తవారికి జగన్ అవకాశం కల్పించారు. 2019 ఎన్నికల్లో ఈ రెండు పార్లమెంటు స్థానాలకు వైఎస్సార్ సీపీ తరఫున ఇద్దరు ప్రభుత్వ అధికారులకు పార్టీ అధినేత జగన్ అవకాశం కల్పించారు. అనంతపురం పార్లమెంటు నుంచి పీడీగా పనిచేస్తున్న తలారి రంగయ్యను అవకాశం కల్పించారు. హిందూపురం పార్లమెంటు అభ్యర్థిగా పోలీసు అధికారైన గోరంట్ల మాధవ్ కు అవకాశం కల్పించారు. సామాజికపరంగా చూసుకుంటే తలారి రంగయ్య వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నేత.. గోరంట్ల మాధవ్ కురుబ సామాజిక వర్గానికి చెందిన నేత. జిల్లాలో ఆయా సామాజిక వర్గాల సమీకరణాల ఆధారంగానే పోయిన ఎన్నికల్లో వీరికి అవకాశం కల్పించారు. కానీ అదంతా గతం, ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లా పార్లమెంటు స్థానాలకు కొత్త వారికి జగన్ అవకాశం కల్పించారు.అనంతపురం పార్లమెంటు సమన్వయకర్తగా పెనుగొండ ఎమ్మెల్యే సత్యసాయి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు శంకర్ నారాయణను నియమించారు. శంకర్ నారాయణ కురుబ సామాజిక వర్గానికి చెందిన నేత. ఇదే విషయం ఇక్కడ ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే అనంతపురం పార్లమెంటు వ్యాప్తంగా రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గలలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉంటారు. గుంతకల్లు, సింగనమల, అనంతపురం నియోజకవర్గాలలో ఓ మోస్తరుగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉంటారు. వాల్మీకీలు అధికంగా ఉన్న అనంతపురం పార్లమెంటుకు కురుబ సామాజిక వర్గానికి చెందిన శంకర్ నారాయణ పార్లమెంటు అభ్యర్థిగా నియమించడంపై పార్టీలో చర్చ జరుగుతోంది. పార్టీ అధినేతకు తాము చెప్పింది ఒకటైతే, సీఎం జగన్ చేస్తుంది మరొకటి అంటూ ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ నేతలు అంటున్నారు. హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలో అధికంగా కురుబ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉంటారు. అయితే హిందూపురం పార్లమెంటు అభ్యర్థిగా బోయ సామాజిక వర్గానికి చెందిన కర్ణాటక బీజేపీ మాజీ ఎంపీ శాంతమ్మను నియమించారు. ఈమె పార్టీలో చేరిన రోజునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హిందూపురం పార్లమెంటు సమన్వయకర్తగా s మిగిలిన నియోజకవర్గాలలో వీరి ప్రభావం కూడా కనిపిస్తుంది. అయితే కురుబలు ఎక్కువగా ఉన్నచోట బోయ సామాజిక వర్గానికి చెందిన శాంతమ్మకు అవకాశం కల్పించడం.. బోయ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్న అనంతపురం స్థానానికి కురుబ సామాజిక వర్గానికి చెందిన పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణకు ఛాన్స్ ఇచ్చారు.

# కేశినేని...దారెటు...

విజయవాడ, జనవరి 10, కేశినేని నాని టిడిపికి దూరమయ్యారు. త్వరలో రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఆయన కుమార్తె శ్వేత సైతం కార్పొరేటర్ పదవితో పాటు పార్టీకి రాజీనామా చేస్తారని తేల్చేశారు. అయితే ఆయన ఏ పార్టీలో చేరుతారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వైసీపీలో చేరుతారా? లేకుంటే బీజేపీ నుంచి ఆహ్వానం ఉందా? ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. కానీ నాని మాత్రం ఫిబ్రవరి వరకు ఆగాలని చెబుతుండడంతో.. సస్పెన్స్ కొనసాగుతోంది.అయితే ఆయన బిజెపిలో చేరేందుకు మొగ్గు చూపుతారని ప్రచారం జరుగుతోంది. రెండోసారి గెలిచిన తర్వాత టిడిపి కంటే బిజెపి నేతలతోనే ఎక్కువ సాన్నిహిత్యం పెంచుకున్నారు. ఢిల్లీ రాజకీయాలు అంటే ఎక్కువగా ఆసక్తి చూపారు. గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన వెంటనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరిని కలిశారు. అప్పటికే టిడిపి, బిజెపిల మధ్య పప్పు, నిప్పులా వ్యవహారం ఉంది. ఆ సమయంలో నాని వ్యవహరించిన తీరుతో చంద్రబాబు కూడా ఇబ్బంది పడ్డారు. హర్ట్ అయ్యారు. అంతటితో ఆగకుండా కుటుంబ సమేతంగా ప్రధాని మోదీని కలిశారు. నిర్మలా సీతారామన్ తో సమావేశమయ్యారు. ఇలా ఏ విషయంలోనూ టిడిపి నాయకత్వానికి భయపడకుండా బీజేపీతో తన సన్నిహిత సంబంధాలను కొనసాగించారు. అందుకే ఇప్పుడు టిడిపికి దూరమైతే కచ్చితంగా నాని బిజెపిలో మాత్రమే చేరతారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు వైసీపీ సైతం కేశినేని నాని కోసం ప్రయత్నిస్తోంది. కానీ నాని మనసంతా బీజేపీ వైపు ఉంది. ఆయన జాతీయ రాజకీయాలపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పైగా తన మనస్తత్వానికి వైసీపీ సూట్ కాదని అనుచరుల వద్ద చెబుతున్నారు. బిజెపిలోకి వెళ్లడం ద్వారా స్వతంత్రంగా వ్యవహరించవచ్చని ఆలోచన చేస్తున్నారు. అయితే ఎన్నికల ముందే బిజెపిలో చేరాలా? లేకుంటే ఇండిపెండెంట్ గా పోటీ చేసి.. ఎంపీగా గెలుపొందిన తర్వాత చేరాలా? అని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## అమావాస్య సందర్భంగా కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.



విభారె న్యూస్ జనవరి 10 కర్నూలు (జిల్లా ప్రతినిధి). 11-1-2024 గురువారం అమావాస్య సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయం లోశ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామికిశత్రు నివారణ, బాలగ్రహ దోష నివారణ, శని గ్రహ దోష నివారణ, బుద్ధి,బలం,యశో,ధైర్యం, కార్యసిద్ధి,కొరకు ఉదయం 10 గంటలకు సింధూరార్చన జరుగును. పూజలో పాల్గొన్న భక్తులకు ఆంజనేయ స్వామి డాలరు సింధూరం ప్రసాదంగా ఇవ్వబడును.రుసుము 250-/సంప్రదించవలసిన నెం:- అశోక్ కుమారాచార్యులు 9032577369.దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## సీఎం చిత్ర పటానికి నీళ్లు చల్లి వినూత్న నిరసన




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 10- ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని శాఖల్లో పోస్టులను తక్షణమే భర్తీ చేయాలనీ, గ్రూప్-1,2 పోస్టులను పెంచాలని,గ్రూప్-1,2 పోస్టుల్లో వయో పరిమితిని పెంచాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి నీళ్లు చల్లుతూ వినూత్న నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎఐఎస్ ప్ నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్, ధనుంజయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, కోశాధికారి సురేష్, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

## ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ సహకారంతో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు

### శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 10-నంద్యాల నియోజకవర్గంచాబోలుగ్రామంమరియునంద్యాల పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులైన కొందరికి కృత్రిమ అవయవాలను ఆర్డిటి స్వచ్ఛందసంస్థతో వారి సహకారంతో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి లబ్ధి దారులకు అంద చేశారు. అవయవ లోపంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవితాన్ని అతి కష్టంపై నెట్టుకు వస్తున్న దివ్యాంగుల పరిస్థితిని తెలుసుకొని వారికి తన వంతు సహకారాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఆర్డిటిస్వచ్ఛందసంస్థవారినిసంప్రదించి కృత్రిమ అవయవాలను సమకూర్చాలని కోరానని తెలిపారు , వారు వెంటనే స్పందించి దివ్యాంగులకుకృత్రిమఅవయవాలనుతయారుచేసి అందించారని తెలిపారు. ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

## సచివాలయ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ





---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 10- మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి .అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ సచివాలయ అసోసియేషన్ క్యాలెండర్ ను మున్సిపల్ కార్యాలయం లో సచివాలయ సిబ్బంది తో కలసి అవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ వారు సమస్యలపై కమిషనర్ రవి చంద్రా రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ , నంద్యాల వార్డు సెక్రటరీలు తమ లీవులను సర్వీస్ రిజిస్టర్ నందు నమోదు చేయవలెనని విన్నవించుకున్నామని తెలిపారు . గత కొద్ది రోజుల కిందట ప్రభుత్వం వారు ప్రభుత్వ ఉద్యోగులు తమ సంపాదిత సెలవులను సరెండర్ చేసుకొనుటకు అవకాశం ఇచ్చారని తెలిపారు . కానీ గత నాలుగు సంవత్సరాల నుండి కూడా మా సంపాదిత సెలవులను సర్వీస్ రిజిస్టర్ నందు మరియు హెచ్ ఆర్ ఎం ఎస్ లాగిన్ నందు అధికారులు నమోదు చేయలేదన్నారు . కావున ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.మేము ఉద్యోగంలో చేరిన నాటి నుంచి నేటి వరకు ఎన్నైతే సంపాదిత సెలవులు ఉన్నవో వాటిని హెచ్ ఆర్ ఎం ఎస్ లాగిన్ నందు నమోదు చేయించాలని కమిషనర్ ను కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ జయవర్ధన్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట సుధాకర్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మాక్బుల్ హుస్సేన్ వైస్ ప్రెసిడెంట్ గోపీనాథ్ ట్రెజరర్ డాక్టర్ జగదీశ్వరరావు. కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రాజు, సి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మారెమ్మ అవ్వదేవర ఉత్సవాలు






కోసిగి,జనవరి10(విభారె న్యూస్) కోసిగి మండల పరిధిలోని దుద్ధి,కోల్మాన్ పేట మరియు జుమ్మలదిన్నె గ్రామాల్లో బుధవారం నాడు శ్రీ మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాలు గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు ఈ ఉత్సవాలకు మండల నాయకులతో కలిసి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాల అమ్మ వారికి మురళీ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో యంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు,వైకాపా మండల అధ్యక్షులు బెట్టనగౌడ్,దుద్ది నాయకులు నాగేష్,రామలింగ, వీరేష్,ముత్తన్న,రామయ్య,ఈరన్న,నారయణ,హనుమంతు, కోల్మాన్ పేట నాయకులు హనుమంతు, వి.రమేష్,వెంకోబ, బొంబాయి బాబు,గోపాల్ కృష్ణ,రమేష్, సహదేవ,మారెప్ప, జుమ్మలదిన్నె నాయకులు పాండు స్వామి, తిమ్మారెడ్డి,నీలకంఠ ,ఈడిగ రామయ్య,నాగమ్మ,సిద్దరామ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పలు సేవా కార్యక్రమాలు

### అభిరుచి మదు నంద్యాల అసెంబ్లీ కన్వీనర్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 10 - నంద్యాల నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ కు మహిళలకు చీరెలు పంపిణీ చేయడానికి నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు సిద్ధమయ్యారు. పేదల కోసం పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు .నంద్యాల, గొస్పాడు మండలాల్లోని అన్ని గ్రామాల్లో 10 వేల మంది పేదలకు అభిరుచి సేవా సొసైటీ అధ్వర్యంలో చీరెలు పంపిణీ చేయడానికి సిద్ధం చేశామని చెప్పారు . గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం,విద్యార్థులకు కావాల్సిన వస్తువులు,పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని. ఆలాగే .గత కొన్నేళ్లుగా క్రిస్మస్ పండుగకు పాస్టర్లకు బట్టలు,రంజాన్ పండుగకు రంజాన్ తోఫా,సాయిబాబా నగర్ లో నిర్వహించే ఉరుసు కు ఆర్థిక సహాయం అందించామని ఆయన అన్నారు .రెండురోజుల క్రితం విశ్వహిందూ పరిషత్ సమావేశ భవనానికి లక్షరూపాయలు విరాళం అందించామని ఆయన తెలిపారు .

## ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డికి ఘనంగా సత్కారం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 10 - ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డిని ఘనంగా సత్కారం చేసిన మార్కెట్ ప్రసాద్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గడపగడపకు మనప్రభుత్వం"కార్యక్రమంలో భాగంగా 25 వ వార్డు సాదిక్ నగర్‌లోబుధవారం నాడు వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ తో కలిసి నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పర్యటన చేస్తున్నారు. ఇది గమనించిన కూరగాయలు మార్కెట్ కమిటీ మెంబర్ మార్కెట్ ప్రసాద్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారిని తమ ఇంటికి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి ని శ్రీకాళహస్తీశ్వర స్వామి శేష వస్త్రంతో మరియుమేమొంటోతో ఘనంగా కుటుంబ సభ్యులు సత్కరించారు. ఎమ్మెల్యే మార్కెట్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు దేశ వ్యాప్తంగా పెరుగుతున్న మద్దతు.....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 10 డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 30వ రోజు బుధవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో కొనసాగింది. నిరవధిక సమ్మె మొదలై నెల రోజులు పూర్తి అయిన సందర్భంగా 30 ఆకారంలో సంఖ్య వచ్చేలాగా దీక్షా శిబిరం ఎదుట రోడ్డుపై కూర్చొని అంగన్వాడీలు వినూత్న రీతిలో ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు.అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,మండల,పట్టణ అధ్యక్షులు వి.రామాంజనేయులు, నక్కీ శ్రీకాంత్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కోయిలకొండ నాగరాజు,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్ బి, సుమలత,ఆదిలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఆడపడుచులు నెల రోజులుగా కుటుంబాలకు దూరమై పండుగలు,పబ్బాలకు,సుఖ, సంతోషాలకు దూరమై రోడ్లపై పడి వేడుకుంటున్నా జగనన్నకు ఏ మాత్రం కనికరం కలగడం లేదని ఉద్యమాన్ని అణిచి వేయడానికి ఏస్మా చట్టం తెచ్చాడని అయినా భయపడబోమని హక్కులు సాధించుకొని తీరుతామని స్పష్టం చేశారు .అంగన్వాడీలకు దేశవ్యాప్తంగా మద్దతు పెరుగుతున్నదని ఎస్మాను ప్రయోగించడాన్ని నిరసిస్తూ ఇప్పటికే అఖిలభారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ బుధవారం నుండిశనివారం వరకుదేశవ్యాప్తంగాఆందోళనలు నిర్వహిం చాలని పిలుపునిచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల భిక్షాటన....





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 10 డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జరుగుతున్న రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 16వ రోజు బుధవారం మున్సిపల్ కార్మికులు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల దీక్షా శిబిరం నుండి కూరగాయల మార్కెట్,గాంధీ చౌక్,రాజా కాంప్లెక్స్, కంబాలపాడు సర్కిల్, శ్రీరామ థియేటర్,పాత బస్టాండ్,కర్నూలు రైల్వే గేట్, మాకం వీధి తదితర ప్రాంతాల నందు భిక్షాటన చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప,ఉపాధ్యక్షుడు పెద్ద ఎల్లయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష నేతగా పాదయాత్ర లో మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచుతానని, పర్మినెంట్ చేస్తానని తదితర అనేక రకాల వాగ్దానాలు చేశారని కానీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిపోయాయని మళ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయని అయితే గత ఎన్నికల హామీలను అమలు చేయకపోగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు మళ్లీ అధికారంలోకి వచ్చాక పెంచుతానని చెప్పడం అంటే మాట తప్పి మడమ తిప్పడమేనన్నారు.ఒకసారి మోసపోయిన కార్మికులు మరొకసారి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు.ప్రస్తుతం ఆకాశాన్ని అంటుతున్న ధరలతో వస్తున్న అరకొర వేతనాలతో కుటుంబ పోషణ దుర్భరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలను అమలు చేయాలని నాలుగున్నర సంవత్సరాలు అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినా ప్రభుత్వంలో చలనం రానందున గత్యంతరం లేని పరిస్థితులలో సమ్మె చేస్తున్నామని మీరైనా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ప్రజల దగ్గర భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో యేసు, హైమారావు,రామాంజి, రామకృష్ణ,రంగనాయకులమ్మ, వెంకట లక్ష్మమ్మ, రామాంజినమ్మ,లలితమ్మ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**